

స్వరాష్ట్రంలో ఏర్పాటైన వనపర్తి పీజీ కళాశాల



కల సాకారానికి పదేళ్లు





తెలంగాణ ఉద్యమంలో భాగంగా పాలమూరులో ర్యాలీ చేస్తున్న టీజేఏసీ విద్యార్థులు(ఫైల్)



ఉద్యమకారులను అరెస్టు చేస్తున్న పోలీసులు(ఫైల్)

- సబ్బండ వర్గాల పోరాటంతో తెలంగాణ స్వరాష్ట్ర సాధన సఫలం
- నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో సాగిన ఉద్యమం
- ఉమ్మడి పాలమూరులో సాగునీటి రంగంలో కొంత అభివృద్ధి
- మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలతో విద్యారంగం కొత్త పుంతలు
- పరిశ్రమలు, స్పెషల్ ఎకనామిక్ జోన్‌ల ఏర్పాటులో వెనుకబాటు

మహబూబ్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): దశాబ్దాల కల.. సబ్బండ వర్గాల పోరాటం.. ప్రతీసారి వచ్చినట్లే వచ్చి, నిరాశ మిగిల్చిన పరిస్థితులు.. లాఠీ దెబ్బలు, తూటాల గాయాలు, అమరుల త్యాగాలు, కళ్ల ఎదుటే కాలిపోతున్న శరీరాలు, రైలు రోకోలు, రోడ్లపై వంటావార్పులు, సకల జనుల సమ్మెలు, సాగరహారాలు, ధర్నాలు, దిష్టిబొమ్మల దహనాలు, కాలికి గజ్జె కట్టి.. పాదం, పదం కలిపి చేసే ధూంధాంలు, సకల జనులు నిర్విరామంగా జై తెలంగాణ అనే ఒకే నినాదంతో సాగిన పోరాటం వెరసి.. 2014 జూన్ 2న స్వ రాష్ట్ర కల సాకారమైంది. "మన నీళ్లు మనకే కావాలి.. మన నిధులను మనమే వాడుకోవాలి.. సర్కారు కొలువుల్లో మనవారే ఉండాలి" అనే కాంక్షతో ఈ ఉద్యమం విజయవంతమైంది. పదేళ్లుగా స్వరాష్ట్ర ఫలాలు అందుతున్నాయి. ప్రభుత్వంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే నిధులు, నీళ్లు, నియామకాల విషయంలో కొంత అభివృద్ధి జరిగిందని చెప్పొచ్చు. దానికి అంతకుముందున్న ప్రభుత్వాలు కారణామా? లేక స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏర్పాటైన ప్రభుత్వాలు కారణమా? అనే విశ్లేషణల కంటే.. వాస్తవ ఫలితాలు కళ్లెదుట సాక్షాత్కరిస్తున్నాయి. ఉద్యమకాలంలో అనుకున్నవి కొన్ని నెరవేరాయి.. కోరుకున్నవి కొన్ని జరగలేదు.. కానీ అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ కొంత వెనుకబాటును జయించింది. రానున్న రోజుల్లో కూడా స్వరాష్ట్ర కాంక్షకు కారణమైన ప్రతీ నినాదాన్ని అమల్లోకి తెచ్చి, సుభిక్షమైన తెలంగాణ సాకారం కావాలని ప్రతీ పౌరుడు కోరుకుంటున్నాడు.. ప్రతీ గొంతుక ఇప్పటికీ నినదిస్తోంది జై తెలంగాణ అని..

వ్యవసాయికంగా మార్పులు..

ఉమ్మడి పాలమూరు జిల్లా ఏళ్లుగా వ్యవసాయ రంగంలో వెనుకబాటులో ఉంది. తలాపున కృష్ణమ్మ, తుంగభద్ర నదులు పారుతున్నా సాగునీరు అందక ఈ ప్రాంత రైతుల కష్టం వర్ణనాతీతంగా ఉండేది. పొట్ట చేతపట్టుకుని వలస వెళ్లేవారు అధికంగా ఉండేవారు. అయితే స్వరాష్ట్ర ఏర్పాటుకు ముందు మొదలుపెట్టిన సాగునీటి పథకాలు అందుబాటులోకి రావడంతో నేడు పరిస్థితి కొంత మెరుగుపడింది. కానీ కల్వకుర్తి, భీమా 1, 2, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాల కింద ఇంకా పెండింగ్ పనులు ఉండటం కొంత ఇబ్బందికరంగా మారిందని చెప్పొచ్చు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత 2015లో శంకుస్థాపన చేసిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఇప్పటివరకు పూర్తి కాలేదు. ఈ లిఫ్టు విషయంలో చాలా విమర్శలు ఉన్నాయి. ప్రాజెక్టు రీ డిజైన్ చేయడం, శ్రీశైలం ప్రాజెక్టును సోర్స్‌గా తీసుకోవడంతో నల్లమల పర్యావరణ సమతుల్యత నేపథ్యంలో చాలా కేసులు నడిచాయి. అందువల్ల నిర్మాణం ఇంకా పూర్తిదశకు చేరుకోలేదు. ఇక పాలమూరు కరువుకు కేంద్రబిందువులైన నారాయణపేట, కొడంగల్, మహబూబ్‌నగర్, జడ్చర్ల మండలాలకు ఇప్పటివరకు సాగునీరు అందలేదు. జీవో 69ని తొక్కిపెట్టడంతో ఈ ప్రాంతంలో వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంది. అలాగే పీఆర్‌ఎల్‌ఐ త్వరితగతిన పూర్తి చేస్తే.. ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు రంగారెడి జిల్లాకు మేలు జరుగనుంది. ఒకప్పుడు సాగునీటి వసతి లేక వర్షాధారంగా ఆరుతడి పంటలు సాగుచేసిన రైతులు.. ఇప్పుడు లక్షలాది ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు. సుమారు ఎనిమిది లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందంటే పరిస్థితి మారిందనడానికి నిదర్శనంగా చెప్పొచ్చు. అయితే.. ఈ పంట ఆధిపత్యం వల్ల.. ఈ ప్రాంతానికే ప్రత్యేకమైన కంది, మొక్కజొన్న, వేరుశనగ, పప్పుశనగ సాగు తగ్గింది. దాంతో మార్కెట్‌లో వాటి ధరలు పెరిగిపోతున్నాయి. నారాయణపేట-కొడంగల్, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుల పూర్తయితే సాగు నీరు అందడంతో పాటు, వ్యవసాయ రంగంలో మరిన్ని మార్పులు వచ్చే అవకాశముంది. అలాగే కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన సాగునీటి పథకాల కింద ఫీడర్ ఛానల్ వ్యవస్థకు బదులు.. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు పునరుద్ధరణ చేసి, వాటి ఆయకట్టును పునరుద్ధరించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతీ గ్రామానికి తాగునీరు అందించే పథకాన్ని చేపట్టారు. అలాగే గతంతో పోల్చితే విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ప్రారంభించడంతో బోరుబావుల కింద కూడా సాగు గణనీయంగా పెరిగింది.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం

పరిశ్రమల ఏర్పాటులో వెనకంజ..

పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. అయితే ఉమ్మడి పాలమూరులో పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న షాద్‌నగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాకు వెళ్లింది. దీంతో జిల్లాలో పరిశ్రమల ద్వారా పెద్దగా ఉపాధి లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో జడ్చర్లలో ఏర్పాటు చేసిన సెజ్ మినహా పేరెన్నిక కలిగిన పరిశ్రమలు పెద్దగా రాలేదు. ఒకటి రెండు పరిశ్రమల ఏర్పాటుకు రంగం సిద్ధమైనా.. కాలుష్య కోణంలో స్థానికుల నుంచి వ్యతిరేకత వస్తుండటంతో ఇంకా కొలిక్కి రావడం లేదు. వరి సాగు పెరగడం వల్ల ఉమ్మడి జిల్లాలో రైస్ మిల్లుల సంఖ్య మాత్రం భారీగా పెరిగింది. కానీ అందులో స్థానికులకు కాకుండా ఇతర రాష్ట్రాల కార్మికులకు ఉపాధి దొరుకుతోంది. ప్రతీ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లు, స్పెషల్ ఎకనామిక్ జోన్లు, ఐటీ టవర్లు ఏర్పాటు చేయాలని భూములు సేకరించినప్పటికీ.. ఇప్పటికీ అడుగులు పడటం లేదు. ఒక్క మహబూబ్‌నగర్‌లో మినహా ఎక్కడా ఐటీ టవర్లు ఏర్పాటు కాలేదు. అలాగే పర్యాటకపరంగా కూడా పెద్దగా అభివృద్ధి జరగలేదని చెప్పొచ్చు. ఒకటి, రెండు నియోజకవర్గాలు మినహా ఎక్కడా చెప్పుకోదగిన పనులు చేపట్టలేదు.

విద్యారంగం అభివృద్ధి..

స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత ఉమ్మడి జిల్లాలో విద్యా రంగం పరంగా కొంత అభివృద్ధి జరిగిందని చెప్పొచ్చు. అయితే కొత్త విద్యా సంస్థల ఏర్పాటు వికేంద్రీకరణ కాకుండా.. ప్రభుత్వంలో బలం ఎవరికి ఉంటే వారి నియోజకవర్గాల్లోనే అనేక సంస్థలు కొలువుదీరాయి. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదట మహబూబ్‌నగర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు కాగా.. వనపర్తిలో మత్స్య కళాశాల, అగ్రికల్చర్ డిగ్రీ కాలేజీ ఏర్పాటయ్యాయి. నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాలలో కొత్త మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటయ్యాయి. అదేవిధంగా వనపర్తిలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు కాగా.. కొడంగల్‌లో తాజాగా మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలకు శంకుస్థాపన జరిగింది. మహబూబ్‌నగర్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, లా కళాశాలలకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒక్క ప్రైవేటు మెడికల్ కాలేజీ మాత్రమే ఉండగా.. ఇప్పుడు ప్రైవేటుతో కలుపుకుని ఏడు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుతో ఆస్పత్రులు జీజీహెచ్‌లుగా అప్‌గ్రేడ్ కావడం ద్వారా ఉన్నత స్థాయి వైద్యసేవలు అందుతున్నాయి. డయాగ్నోస్టిక్ హబ్స్, ఎస్ఎన్‌సీయూ, ఎంసీహెచ్‌లు, డయాలసిస్ సెంటర్లు, డే కేర్ కీమోథెరపీ వార్డులు ఇలా వైద్యరంగంలో కూడా మార్పులు వచ్చాయి.



ఉద్యమంలో భాగంగా టౌన్‌హాల్‌లో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ప్రజా యుద్ధనౌక దివంగత గద్దర్(ఫైల్)

అప్పుడే ప్రజల జీవితాల్లో మార్పు



ప్రభుత్వాలు ఏవి ఉన్నా.. కార్పొరేట్ ఆస్పత్రులకు, విద్యా సంస్థలకు ప్రజాధనాన్ని దోచిపెడుతున్నాయి. అలాకాకుండా ఉచిత విద్య, వైద్యం అందిననాడే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది. తెలంగాణ కోసం కొట్లాడిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసం. అలాంటిది పదేళ్ల కాలంలో వీటిపై సాధించిందేమీ లేదు. నీళ్ల విషయంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు రీ డిజైనింగ్ చేసి, నిధులు దుర్వినియోగం చేశారే తప్ప పనులు పూర్తి కాలేదు. నియామకాల విషయానికి వస్తే ఎక్కడా ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవు. నిధులు వచ్చినా సక్రమమైన పద్ధతిలో ఖర్చుపెట్టలేదని తెలుస్తోంది.

- జి.రాజేందర్‌రెడ్డి, టీజేఏసీ మాజీ చైర్మన్



విద్యుత్ లైట్ల వెలుతురులో వనపర్తి కలెక్టరేట్

వేడుకలకు ముస్తాబు

- నేడు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం
- జిల్లా వ్యాప్తంగా ఉత్సవాలకు ఏర్పాట్లు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, జూన్ 1: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శనివారం అన్ని రకాల ఏర్పాట్లను చేశారు. అదనపు కలెక్టర్ నగేష్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం ఉదయం 8:55 గంటలకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. తొమ్మిది గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. 9:05 నిమిషాలకు కలెక్టర్ సందేశం, 9:30 గంటలకు కార్యక్రమం ముగింపు ఉంటుందని అధికారులు తెలిపారు.

నేడే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్

- ఉదయం 8 గంటలకు ప్రారంభం
- ఐదు టేబుళ్ల ఏర్పాటు
- ఏర్పాట్లు పూర్తి చేశాం : ఎన్నికల అధికారి జి.రవి నాయక్



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి రవి నాయక్

మహబూబ్ నగర్ (కలెక్టరేట్), జూన్ 1: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు మహబూబ్‌నగర్ పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభం అవుతుందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు. శనివారం ఆయన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6:30 వరకు కౌంటింగ్ కేంద్రంలో రిపోర్ట్ చేస్తారన్నారు. ఉదయం 7:30 గంటలకు స్ట్రాంగ్ రూమ్ తెరచి, బ్యాలెట్ బాక్స్‌లు తెస్తారన్నారు. కౌంటింగ్ టేబుల్స్ వద్ద సిబ్బంది ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపును ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యత క్రమం ప్రకారం ఓటర్లు ఓటు వేస్తారని, అందుకే కౌంటింగ్‌లో భాగంగా మొదట ప్రారంభ లెక్కింపు చేపడతారన్నారు. కౌంటింగ్ కోసం ఐదు టేబుళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మొదట 10 పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓట్లను, వచ్చిన బ్యాలెట్ పేపర్లను లెక్కిస్తారని, ఆ తర్వాత మొత్తం చెల్లుబాటు అయిన ఓట్ల సంఖ్య ఆధారంగా గెలుపు కోసం కావలసిన కోటాను నిర్ధారిస్తారని చెప్పారు. అనంతరం మొదటి ప్రాధాన్య ఓట్లను లెక్కిస్తారన్నారు. ఆ ప్రకారం ప్రతీ అభ్యర్థి సాధించిన ఓట్లను లెక్కించి, ఎవరైనా అభ్యర్థి కోటాకు సరిపడు ఓట్లను సాధిస్తే అతను గెలుపొందినట్లుగా ప్రకటిస్తారని వివరించారు. ఏ అభ్యర్థికీ కోటాకు కావలసిన ఓట్లు రానట్లైతే ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టి, తదుపరి ప్రాధాన్య క్రమం ఆధారంగా ఓట్లను లెక్కిస్తారన్నారు. ఏ అభ్యర్థికీ కోటా రాకుంటే చివరికి మిగిలిన అభ్యర్థిని గెలుపొందినట్లుగా ప్రకటిస్తామన్నారు. ఈ ప్రక్రియ అంతా కౌంటింగ్ ఏజెంట్ సమక్షంలో జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారితో పాటు ఏఆర్‌వోఎస్ మోహన్ రావు ఉన్నారు.

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున 70ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	శ్రీసాయిరాం 70ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,1.35,3.10,5.50,8.25,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10,1.15,4.20,7.25,10.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,1.50,8.00,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,1.10,4.15,7.15,7.30,10.15	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.20,1.25,4.30,7.35,10.40	సినిమాస్ - బాలానగర్ 10.20,1.20,4.20,7.20,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.35,4.40,7.45,10.50	సినిమాస్ - చందానగర్ 10.20,1.20,4.20,7.20,10.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20,1.25,4.30,7.35,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,4.40,7.35,10.55	సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.35,10.40	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.20,4.50,7.35,10.55	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30,10.30
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.20,4.55,7.35,10.55	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,1.05,4.10,7.15,10.20	సుధా - శాలిబండ 10.00,1.20,4.55,7.35,10.55	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.30,4.30,7.30,10.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.20,4.50,7.35,10.55	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,10.30,1.30,4.30,5.15,7.30,10.30,10.55
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.25,4.30,7.35,10.40	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.35,4.30,7.25,10.20	టివోలి - సికింద్రాబాద్ 10.50,1.45,4.40,7.40,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.05,4.10,7.15,10.20	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.25	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.45,4.30,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.20,1.25,4.30,7.35,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.45,4.40,7.45,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.40,4.40,7.30,10.35	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,4.30,7.25,10.20	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,11.00,1.00,2.00,4.00,5.00,7.00,8.00,10.00,11.00
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.35,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,1.25,4.30,7.35,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.40,1.35,4.35,7.40,10.45

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00	భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30	శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70 - హోలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00
తాక్నూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	VLS శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ శ్రీనుమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సినిమాస్ 70 - ఖైరతాబాద్ 11.15,2.30,6.00,9.15	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
సుష్మ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	శివరంజని ఎ/సి - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	ASIAN ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00	శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని 70 - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
ASIAN శ్రీదేవి - హన్మకొండ
SVC దుర్గ క.మం. - మహబూబాబాద్
SVC దేవి - జనగాం
భవాని 70 - కాజీపేట
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మరిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల ఎ/సి - ములుగు
VBK మూవీమ్యాక్స్ - చెర్యాల
సూర్య క.మం - నెక్కొండ

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ 70 - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మి శ్రీనివాస - మధిర
శ్రీదుర్గ 70 - బోనకల్
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
దుర్గ క.మం. - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
ఎస్ఆర్ శ్రీనివాస - మంథని
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట
రాజశ్రీ 70 - రాయికల్

నిజామాబాద్
SVC దేవి - నిజామాబాద్
ASIAN రీటా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి 70 - కామారెడ్డి
పరమేశ్వరి - బిచుకొండ
సుధర్శన్ 70 - భీంగల్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
ASIAN తిరుమల - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
SVC మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
శ్రీసాయిరాం 70 - అచ్చంపేట
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శ్రీమాధవ్ 70 - ఐజా
SVC వెంకటేశ్వర - ఆమన్‌గల్
వెంకటేశ్వర 70 - కొల్లాపూర్
రాఘవేంద్ర 70 - మక్తల్
వేయమాంబ 70 - ముక్తిపాడు

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
విక్టరీ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
రాఘవ - మిర్యాలగూడ
సప్న ఎ/సి - సూర్యాపేట
తిరుమల మల్టిప్లెక్స్ - సూర్యాపేట
శ్రీనివాస ఎ/సి - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి - హాలియా
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వల్లిగొండ
వెంకటరమణ - నేరేడుచర్ల
సత్యనారాయణ - చండూరు
విజయలక్ష్మి 70 - నాంపల్లి
MRR సాయిరాం - పోచంపల్లి
లక్ష్మి 70ఎంఎం - మాల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
ASIAN శ్రీనివాస - మంచిర్యాల
SVC జెమిని సినిమాస్ - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
ASIAN రామకృష్ణ - బెల్లంపల్లి
రాఘవేంద్ర - జెన్నారం
శ్రీనివాస - చెన్నూర్
మహానంది - లక్సెట్టిపేట
పిక్చర్‌హౌజ్ - ఆసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
ASIAN వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
ASIAN మహేశ్వరి - పటాన్‌చెరు
ASIAN మహాలక్ష్మి - జహీరాబాద్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస 70 - దుబ్బాక
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
SVC శ్రీతిరుమల - శంకర్‌పల్లి
శ్రీభవాని 70 - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ల

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
పూరణ్ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొత్తాలి వెంకటేశ్వర - సింధనూర్
లక్ష్మి పి.ప్యా - దేవదుర్గ క్యాంప్
లక్ష్మి 70ఎంఎం - కొప్పల్
పద్మావతి 70 - కర్టగి
అపర్ణ 70 - మాన్వి

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సుధా - శాలిబండ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	సినిమాస్ - బాలానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - చందానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్	షా షహెన్‌షా - చింతల్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి				మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | తాక్నూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

జగదాంబ - ఘట్‌కేసర్	కుమార్ 70 - కాచిగూడ	రామకృష్ణ 70 - అబిడ్స్	ఆరాధన 70 - తార్నాక	రంగ 70 - జీడిమెట్ల	సాయిపూజ 70 - సూరారం
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ	రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్	సంపూర్ణ 70 - వనస్థలిపురం	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్	మహేశ్వరి 70 - మహేశ్వరం
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP		



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

జగదాంబ - ఘట్‌కేసర్	కుమార్ ఎ/సి - కాచిగూడ	సంపూర్ణ 70 - వనస్థలిపురం	స్వప్న 35ఎంఎం - కాటెదాన్
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ	రంగ 70ఎంఎం - జీడిమెట్ల	సాయిపూజ 70 - సూరారం
తాక్నూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్	రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్	ఆరాధన 70ఎంఎం - తార్నాక	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్	మహేశ్వరి 70ఎంఎం - మహేశ్వరం

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP		



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

తాక్నూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.40am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.45pm	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.15pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.40pm	సినిమాస్ - చందానగర్ 10.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35pm	PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 10.20pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.25	సినీటౌన్ - మియాపూర్ 5.10pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.55pm	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.35pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.10pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.10pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.50pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.45pm
PVR గలేరియా - పంజాగుట్ట 8.00pm	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm	మంత్రామాల్ - అత్తాపూర్ 2.00pm	సినిమాస్ - బాలానగర్ 10.50pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.05pm			జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,4.45

PVR ఎస్2 70 - వరంగల్	నటరాజ్ 70 - నిజామాబాద్	నేషనల్ 70ఎంఎం - కల్వకుర్తి	సీతారామ ఎ/సి - ఇల్లందు	ప్రియా కాంప్లెక్స్ - కామారెడ్డి	సాయిబాబా - హుజూర్‌నగర్
సాయిరాం 70ఎంఎం - ఖమ్మం	అలంకార్ 70 - సూర్యాపేట్	మహేశ్వరి కాంప్లెక్స్ - నారాయణపేట్	వెంకటరమణ 70 - మక్తల్	హరిహర మాల్ - జమ్మికుంట	మంజునాథ 70 - సింధనూర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	రాజేష్ 70 - గోదావరిఖని	వెంకటేశ్వర 70 - మిర్యాలగూడ	రవి 70 - నాగర్‌కర్నూల్	భద్రాద్రి 70ఎంఎం - భువనగిరి	శివ 70ఎంఎం - గంగావతి
తిరుమల 70 - కరీంనగర్	బృందావన్ 70 - ఆర్మూర్	SREE SREENIVASA SCREENS RELEASE			

మూడు కార్లు ఢీ.. ఒకరు మృతి, నలుగురికి గాయాలు

పెబ్బేరు, జూన్ 1 : వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం సమీపంలో జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి గద్వాలకు వెళ్తున్న కారు రంగాపూర్ గ్రామ సమీపంలోని సందర్శిని హోటల్ వద్ద డివైడర్‌ను ఢీకొట్టి కర్నూల్ వైపు నుంచి పెబ్బేరు వైపు వస్తున్న రెండు కార్లను ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న వనపర్తికి చెందిన మాజీ కౌన్సిలర్ ఆవుల రమేష్‌కు తీవ్ర గాయాలు కాగా బాదం పాండుశెట్టి(55) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే క్రమంలో వెనుక వచ్చిన మరో కారు కూడా ఈ ప్రమాదానికి గురైంది. ఆ కారులోని వారికి ఎలాంటి గాయాలు కాలేదు. గద్వాలకు చెందిన నిఖిల్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, రమేష్‌లు మద్యం మత్తులో కారును వేగంగా నడుపుతూ డివైడర్‌కు ఢీకొట్టి మరో రెండు కార్లపై పడడంతో వారికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పెబ్బేరు ఏఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కేసు నమోదు చేశారు.

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఎస్2 సోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి (Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound) 11.30,2.45,6.30,9.45	కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,9.30
టివోలి - సికింద్రాబాద్ 2.00,10.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.20,7.30	తాక్నూరి - ఇసిఐఎల్ 11.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.40,3.55,8.30,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.40,10.40
AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.30,1.15,7.15,10.20	మంత్రామాల్ - అత్తాపూర్ 4.50,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40,7.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.55,10.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.25,7.40,10.30	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.35,4.25,7.45
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25,10.35
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.00,8.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.45,7.40
PVR గలేరియా - పంజాగుట్ట 2.00,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 2.30,10.45	ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05,7.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.20,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.35pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.45pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.50,10.30	సినిమాస్ - బాలానగర్ 2.10,8.00
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 1.20,7.25	సినిమాస్ - చందానగర్ 2.10,8.00
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00,7.50	సినీటౌన్ - మియాపూర్ 1.00pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 4.50,10.40	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20,7.10,10.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.15pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,7.50,10.50	మూవీటైమ్ - అమీర్‌పేట 2.45pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45,10.20	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 4.30pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.15,8.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,4.00,8.00
	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30,7.25
	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.30,10.30

వెంకట్రామ ఎ/సి - వరంగల్	SVC విజయ్ - నిజామాబాద్	బాలాజీ - జగిత్యాల	విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
PVR ఎస్2 - వరంగల్	PVR వేణుమాల్ - నిజామాబాద్	PVR సినిమాస్ - ఆర్మూర్	SVC సినిమాస్ - మంచిర్యాల
SVC తిరుమల - ఖమ్మం	ASIAN తిరుమల - మహబూబ్‌నగర్	ప్రియా 70 - కామారెడ్డి	ASIAN బాలాజీ - సిద్దిపేట
మమత - కరీంనగర్	ASIAN శ్రీదేవి - హన్మకొండ	శ్రీనివాస - వనపర్తి	వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
SVC ప్రతిమ - కరీంనగర్	విశ్వరూప - కొత్తగూడెం	SVC మల్టిప్లెక్స్ - గద్వాల్	వెంకటేశ్వర ఎ/సి - ధర్మపురి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీనివాస - గోదావరిఖని	విక్టరీ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	పద్మావతి పి.ప్యా - దామరచర్ల
		ASIAN తిరుమల - సూర్యాపేట	పూరణ్ సినిమాస్ - రాయచూర్

కాంగ్రెస్ సర్కారు ఏర్పడ్డాకే..
తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు ఉంది

- గడచిన దశాబ్దం.. ఓ విషాదం: హరగోపాల్
- గత సర్కారు సాగును పట్టించుకోలేదు: కోదండరాం

రాజేంద్రనగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు అనిపిస్తోందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. రాష్ట్రంలో గత దశాబ్దం ఒక విషాదంగా మిగిలిపోయిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం(పీజేటీఎస్ఏయూ) తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం(టాసా), వర్సిటీ బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హరగోపాల్ మాట్లాడారు. ఈ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ కార్యదర్శులకు విశ్వవిద్యాలయాల బాధ్యతలను అప్పగిస్తే వారేం చేయగలుగుతారని ప్రశ్నించారు. వ్యవసాయ పరంగా తెలంగాణ అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నా గత ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయలేదని ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. తెలంగాణకు విత్తన భాండాగారం అనే పేరున్నప్పటికీ సన్న, చిన్న కారు రైతులకు మేలు చేసేలా గత ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్చలు, సంప్రదింపులకు తలుపులు తెరవడం హర్షణీయమని అన్నారు.

ఆ పట్టణాల పేర్లు కూడా మార్చాలి

- బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయంటూ రాష్ట్ర ప్రభుత్వ లోగోను మార్చిన రేవంత్ సర్కార్ అవే ఆనవాళ్లతో కొనసాగుతున్న కొన్ని పట్టణాలు, జిల్లాల పేర్లు కూడా మార్చాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పేరును ఎదులాపురంగా, నిజామాబాద్‌ను ఇందూరుగా, జహీరాబాద్‌ను పెద్దెక్కిలిగా, కరీంనగర్‌ను ఎలగందలగా, సికింద్రాబాద్‌ను లష్కర్ లేదా ఉల్వలుగా, మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా, మహబూబాబాద్ పేరును మానుకోటగా మార్చి తెలంగాణ సంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, వారి తల్లి, తండ్రి లేదా భార్యకు ప్రతినెలా రూ. 25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నాగేంద్రరావు పదవీ కాలాన్ని పొడిగించొద్దు

- నల్ల బ్యాడ్జీలతో నీటి పారుదల ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ(ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, క్వాలిటీ కంట్రోల్) బి.నాగేంద్రరావు పదవీ కాలాన్ని ఆర్నెళ్ల పాటు పొడిగిస్తూ వెలువరించిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు, అధికారులు నిరసన తెలిపారు. శనివారం వీరంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పదవీ విరమణ చేసిన వారిని సలహాదారులుగా, ఓఎస్డీలుగా నియమించుకుంటే తమకెలాంటి అభ్యంతరం లేదని.. కేడర్ పోస్టుల్లో నియమించడం వల్ల సర్వీసులో ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, పదోన్నతుల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని ఉద్యోగులు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీఎంవో ఈ మెయిల్‌కు వినతి పత్రాలను పంపించారు. ఈ నెల 7 నుంచి ఈఎన్‌సీ సర్వీసు పొడిగింపుపై నిరసనలు ముమ్మరం చేయాలని సంఘాలు నిర్ణయించాయి. మరోవైపు పదవీ విరమణ చేసిన వారి సర్వీసును పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రభుతాన్ని కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, చక్రధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌లు సీఎంకు వినతి పత్రం అందించారు.

ఏసీబీ దర్యాప్తు.. మరింత లోతుగా!

గొర్రెల డబ్బులు పంచుకున్నది అధికారులు, ప్రైవేటు వ్యక్తులేనా? రాజకీయ నేతల ప్రమేయం ఉందా?

- 700కోట్ల అక్రమాలపై త్వరలో నివేదిక
- రాంచందర్, కల్యాణ్ కస్టడీకి కోర్టులో పిటిషన్ వేయాలని ఏసీబీ యోచన

హైదరాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): గొర్రెల పంపిణీ పథకంలో భారీగా అక్రమాలు జరిగిన విషయం వెలుగులోకి వస్తుండడంతో.. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరపాలని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) భావిస్తోంది. సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేసిన ఈ పథకంలో ప్రాథమిక దర్యాప్తులోనే రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. లోతుగా దర్యాప్తు జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని యోచిస్తోంది. ఈ మేరకు ఇప్పటివరకు జరిపిన దర్యాప్తు, ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉంది అనే వివరాలతో ప్రభుత్వానికి త్వరలో ప్రాథమిక నివేదిక అందజేసి.. తదుపరి దర్యాప్తునకు అనుమతి కోరనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించి వేలాది మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అయితే గొర్రెల పంపిణీకి సంబంధించిన బిల్లుల చెల్లింపులో అక్రమాలు జరిగాయంటూ ఆంధ్రప్రదేశ్ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు తొలుత కేసు నమోదు చేశారు. ఆ తరువాత ప్రభుత్వ ఆదేశం మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. అయితే రూ.2.10 కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేపట్టగా.. ఏకంగా రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలింది. ప్రైవేటు వ్యక్తులు, దళారులు, ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టుతో మొదలై మాజీ మంత్రి ఓఎస్డీ, టీఎస్ఎల్‌డీఏ సీఈవోను అరెస్టు చేసేదాకా వెళ్లింది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 12 మంది అరెస్ట్ కాగా.. శుక్రవారం అరెస్టయిన తెలంగాణ స్టేట్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈవో సబావత్ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాజీ ఓఎస్డీ జి.కల్యాణ్‌కుమార్‌లు కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. వీరిని ప్రశ్నిస్తే మరిన్ని అక్రమాలు, మరికొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. పరిమిత అధికారం ఉన్న రాంచందర్, కల్యాణ్‌లే ఇదంతా చేశారా? లేక వారి వెనక ఎవరైనా రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా? అనే కోణంలో విచారించాలని యోచిస్తున్నారు. ఇందుకోసం.. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వీరిద్దరిని కోర్టు అనుమతితో తమ కస్టడీకి తీసుకునేందుకు ఏసీబీ ప్రత్యేక కోర్టులో వచ్చేవారం పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు వ్యక్తుల్లో మొహిదొద్దీన్, ఆయన కుమారుడిని ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల మాయంపై కూడా ఆరా తీయనున్నట్లు సమాచారం.



కేసుల వివరాల సేకరణ..

గత ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీపై అప్పట్లో పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. ఒక్కో యూనిట్‌లో నిర్దేశించిన జీవాల కంటే తక్కువగా ఇవ్వడం, ఇచ్చిన వెంటనే ఫొటోలు తీసుకుని వెనక్కి తీసుకెళ్లడం, ఇలా అనేక అక్రమాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ఆయా పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను ఏసీబీ అధికారులు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వీటిలో.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో 21 మందికి గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. వీరిలో 11 మందికి 2021 ఏప్రిల్ 10న ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్ల నుంచి 11 యూనిట్ల గొర్రెలు తీసుకొచ్చారు. గొర్రెల కొనుగోలు కోసం ఏపీకి వెళ్లిన అధికారులతో అక్కడి దళారీ ఒకరు రీ- సైక్లింగ్‌కు ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బావుపేట శివారులో గొర్రెలను దించి.. ఒక్కో యూనిట్‌కు రూ.72,500 చొప్పున లబ్ధిదారులకు చెల్లించి.. అధికారుల ధ్రువీకరణ అనంతరం తిరిగి అదే వాహనంలో గొర్రెలను ఏపీకి తీసుకెళ్తుండగా హసన్‌పర్తి పోలీసులు అడ్డుకొని కేసు నమోదు చేశారు. ఇక జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన గొల్ల కురుమలకు ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలు, గుంటూరు జిల్లాలోని పిడుగురాళ్ల, వినుకొండ నుంచి గొర్రెలను తీసుకొచ్చి.. లబ్ధిదారులతో ఫొటోలు దిగి, ఒక్కొక్కరికి రూ.70 వేలు చేతిలో పెట్టి.. అదేరోజు సాయంత్రం గొర్రెలను తిరిగి తీసుకెళ్లారు.

మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేసినా..

2021 జనవరి 21న జగిత్యాల జిల్లాలో సాక్షాత్తూ అప్పటి పశుసంవర్థకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేసిన యూనిట్లలో కూడా గోల్‌మాల్ జరిగింది. 21 గొర్రెలకు బదులుగా.. 13-16 గొర్రెలు మాత్రమే ఇచ్చి దోకా చేశారు. మొదటి విడతలో అప్పటి ప్రభుత్వం 3.50 లక్షల యూనిట్లు పంపిణీ చేయగా.. అత్యధిక యూనిట్ల పంపిణీలో ఇదే తరహాలో దందా జరిగింది. ఈ గొర్రెల దందాలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, బ్రోకర్లు... భాగస్వాములైనట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలోని గొల్ల కురుమలకు రూ.75 వేలు చేతిలో పెట్టి.. యూనిట్లు కాజేసిన సంఘటనలు, గొర్రెలతో లబ్ధిదారుల ఫొటోలు తీయించి, వాహనాల్లో తీసుకెళ్లి, రైతులతో అగ్రిమెంటు చేసుకొని, మళ్లీ అవే వాహనాల్లో తిరిగి జీవాలను తీసుకెళ్లిన ఉదంతాలు కోకొల్లలుగా జరిగాయి. 20 గొర్రెలు, ఒక పొట్టేలుకు బదులుగా.. చిన్న పిల్లలు, నాణ్యతలేని గొర్రెలు, రోగాల బారిన పడిన జీవాలను కూడా రైతులకు అంటగట్టారు. గొర్రెల రీ- సైక్లింగ్ అక్రమ రవాణాపై అప్పట్లో కేసులు కూడా నమోదయ్యాయి. రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు చెందిన 24 మంది అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. కొందరు అధికారులను సస్పెండ్ చేశారు. మరికొందరిని ప్రొక్యూర్మెంట్ బాధ్యతల నుంచి తప్పించారు. అప్పుడు జరిగిన అక్రమాలన్నింటిపైనా ఇప్పుడు ఏసీబీ అధికారులు పూర్తి ఆధారాలతో దర్యాప్తు జరుపుతున్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వారిపై ఫిర్యాదు..

రూ.వందల కోట్ల అక్రమాల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాంచందర్‌ను ఆయన కార్యాలయంలో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకునేందుకు వెళ్లిన సమయంలో హైడ్రామా చోటు చేసుకుంది. శుక్రవారం తన కార్యాలయానికి వచ్చిన ఏసీబీ అధికారులకు సహకరించేందుకు రాంచందర్ నిరాకరించారు. చివరికి తమ వద్ద ఉన్న ఆధారాలను చూపించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఏసీబీ అధికారుల వెంట బయలుదేరారు. అయితే అదే సమయంలో కొందరు సిబ్బంది రాంచందర్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ ఏసీబీ అధికారుల విధులకు ఆటంకం కలిగించారు. దీంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమవుతున్నారు. అత్యంత కీలకమైన కేసు కావడంతో ఎక్కడ, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం లేకుండా, ప్రతిదీ పక్కాగా, చట్టప్రకారం ముందుకెళ్లాలని దర్యాప్తు అధికారులు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నందున.. ఈ తరహా ఇబ్బందులకు ఆస్కారం లేకుండా కూడా ఈ ఫిర్యాదు ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారు.

మమ్మల్నెందుకు పిలవలేదు!

- సీఎం రేవంత్‌కు బండి సంజయ్ ప్రశ్న
- ట్యాపింగ్ వివాదంపై సీబీఐ విచారణ కోరాలంటూ సీఎంకు లేఖ



న్యూఢిల్లీ, హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల కోసం కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బీజేపీ నేతలను ఎందుకు ఆహ్వానించలేదో చెప్పాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు పూర్తిస్థాయిలో మద్దతునిచ్చిన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. ఢిల్లీలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. బిల్లు ఆమోదం పొందే సమయంలో కేసీఆర్ సభలో లేరని, బిల్లుకు ఓటు కూడా వేయలేదని అన్నారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలను ఆపేందుకు బీజేపీ నేత సుష్మా స్వరాజ్ కృషి చేశారని సంజయ్ చెప్పారు. ఆనాటి ఆత్మహత్యలకు సోనియా, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. గతంలో రేవంత్ కూడా సోనియాను బలిదేవత అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్‌ను ఆహ్వానించడానికి ఉత్సాహం చూపిన రేవంత్ బీజేపీ నేతలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనానికి కేసీఆర్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రత నేపథ్యంలో దానిపై సీబీఐ విచారణ కోరాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కేంద్రానికి లేఖ రాసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసుతో తెలంగాణ ప్రతిష్ఠ మసకబారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోకి సీబీఐ ప్రవేశాన్ని నిషేధిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సంజయ్ శనివారం సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ పెద్దలు అధికార పార్టీ సహ ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను మంట కలిపారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ ప్రాత ఉందని వెలుగు చూసినా కనీసం నోటీసులు ఇవ్వకపోవడాన్ని చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు.

పోలింగ్ సరళిపై బీజేపీ నేతల సమీక్ష

లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ ముఖ్యనేతలు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ఇంచార్జి అభయ్ పాటిల్, సంస్థాగత రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీ కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, ఎస్.రాంచందర్‌రావుతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జులు, ఎంపీ అభ్యర్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిపై సమీక్షించారు. అభ్యర్థుల అభిప్రాయాలను, ప్రచారం సందర్భంగా పార్టీ శ్రేణుల పనితీరును అభయ్‌పాటిల్ అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను జాతీయ నాయకత్వానికి నేడో, రేపో అందించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

డంపింగ్ యార్డులో డ్రగ్స్

- కాలపరిమితికి ఒకరోజు ముందే పారబోత
- రూ.లక్షల విలువైన మందులు
- వనపర్తి జిల్లా కేంద్రంలో ఘటన
- వాటికి నిప్పంటుకుంటే విషవాయువుతో ప్రజల ప్రాణాలకే ముప్పు



డంపింగ్ యార్డులోని చెత్తకుప్పలో దర్శనమిస్తున్న ప్రభుత్వ పంపిణీ మందులు

వనపర్తి వైద్యవిభాగం, జూన్ 1: వనపర్తి జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో రోగుల కోసం ఉపయోగించాల్సిన మందులను గుట్టు చప్పుడు కాకుండా కొన్ని వేల స్లిప్పులు మునిసిపల్ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. కాలపరిమితికి ఒకరోజు ముందే చెత్తలో పడేశారు. వాటిని కాలపరిమితి లోపు వాడకపోవడం వల్ల ప్రజాధనం వృధా కావడంతో పాటు, ఇలా పడేయడం వల్ల మనుషులకు, పశువులకు ప్రమాదం వాటిల్లే అవకాశాలున్నాయి. మందులను సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు రిటర్న్ ఇవ్వాల్సి ఉండగా వైద్యాధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వస్తున్నాయి. జిల్లాకు అవసరమైన మందులను ఇండెంట్ ప్రకారం సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుంచి తెప్పించుకుంటారు. అలా తెప్పించుకున్న మందుల్లో భాగంగా షుగర్ కోసం ఉపయోగించే మెట్ఫార్మిన్ ఐపీ 500 ఎంజీ మందులు కూడా ఉన్నాయి. 2022 జూన్‌లో తయారైన బ్యాచ్ నంబరు 244కు చెందిన మెట్ఫార్మిన్ ఐపీ 500 ఎంజీ ట్యాబ్లెట్ల కాలపరిమితి 2024 మే 31తో పూర్తయ్యింది. కానీ జిల్లా వైద్యాధికారులు మాత్రం ఉత్సాహం ప్రదర్శించి ఎక్స్‌పైరీకి ఒకరోజు ముందే గుట్టుచప్పుడు కాకుండా డంపింగ్ యార్డుకు చెత్తలో కలిపి తరలించారు. ఎక్స్‌పైరీకి నాలుగు నెలల ముందు వాటిని సరైన క్రమంలో ఉపయోగించి ఉంటే నేడు ప్రజాధనం వృథా కాకుండా ఉండేది. ఆలా కాకుండా డంపింగ్ యార్డుకు తరలించడం వెనుక ఎవరి నిర్లక్ష్యం దాగి ఉందో? తెలియాల్సి ఉంది. ఇంత జరుగుతుంటే జిల్లా జనరల్ ఆస్పత్రి అధికారులు కళ్లు మూసుకుని ఉన్నారా? అన్న అనే విమర్శలు వస్తున్నాయి.



ఎక్స్‌పైరీ మందుల కుప్పలో సంచరిస్తున్న మూగజీవాలు

ప్రభుత్వ మందులపై ఎందుకంత నిర్లక్ష్యం



ప్రజల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మందులపై ప్రభుత్వ ఆస్పత్రి వైదులకు ఎందుకంత నిర్లక్ష్యం. ప్రజాధనాన్ని ఇలా వృధా చేయడం సరైంది కాదు. మందుల కాలపరిమితి ముగిసే వరకు ఎందుకు ఉపయోగించలేదు. అంతేకాకుండా బాధ్యత రహితంగా మందులను డంపింగ్ యార్డులో పారవేయడం క్షమించరాని విషయం. తక్షణమే కలెక్టర్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి.

- బాపనిపల్లి వెంకటేష్,
ప్రజా ప్రతినిధి, వనపర్తి.

సీడీఎస్‌కు రిటర్న్ చేయొచ్చు..

ఇండెంట్ ప్రకారం అవసరమైన మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టోరేజ్ నుంచి తెప్పించుకున్న మందులను సాధ్యమైనంత వరకు కాల పరిమితికి ముందుగానే మూడు నాలుగు నెలల ముందు ఇతర పీహెచ్‌సీలకు గానీ, సీహెచ్‌సీలకు గానీ పంపించి ప్రజలకు ఉపయోగపడేలా చూడాల్సిన బాధ్యత జిల్లా వైద్యాధికారులపై ఉంటుంది. కానీ అలా అలా జాగ్రత్త పడలేదు. కాలపరిమితి ముగిస్తే ఆ మందులను భద్రంగా నిల్వ చేసి, మళ్లీ సెంట్రల్ డ్రగ్స్ స్టోర్‌కు రిటర్న్ చేయాలి. అలా కాకుండా డంపింగ్ యార్డులో వేశారు. ఇలా చేయడం వల్ల మందులకు అనుకోకుండా నిప్పు అంటుకుంటే వాటి నుంచి వచ్చే విషవాయువు వలన మనుషుల ప్రాణాలకే ప్రమాదమని నిపుణులు చెబుతున్నారు. మూగ జీవాలకు సైతం ప్రమాదం వాటిల్లనుంది. ఈ విషయమై కలెక్టర్ స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలా జరుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఛిద్రమైన కుటుంబం

- నలుగురి మృతి, ముగ్గురికి గాయాలు
- వివాహ వేడుకకు వెళ్లొస్తుండగా ఘటన
- మృతులంతా ఆళ్లగడ్డ వాసులు

ఎర్రవల్లి, జూన్ 1 : వారంతా ఓకే కుటుంబానికి చెందిన తల్లీపిల్లలు ఈ నెల 24వ తేదీన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని తమ బంధువుల వివాహానికి వెళ్లి తిరిగి హైదరాబాద్‌కు వెళుతుండగా మృత్యువు కబళించింది. శుక్రవారం అర్ధరాత్రి 44 నెంబర్ జాతీయ రహదారిపై గల జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించగా ముగ్గురు గాయాలపాలై అపస్మారక స్థితిలోకి వెళ్లిన హృదయవిదారక ఘటన చోటుచేసుకున్నది. ఆళ్లగడ్డకు చెందిన వీరు హైదరాబాద్‌లో జీవనోపాధి కోసం స్థిరపడ్డారు. వివాహ వేడుకలను ముగించుకొని శుక్రవారం కుటుంబ సభ్యులంతా కలిసి తిరుగు ప్రయాణమయ్యారు. అతి వేగంతో స్కార్పియో వాహనాన్ని నడుపుతున్న వెంకటేష్ ఎర్రవల్లి చౌరస్తా దగ్గర ముందుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోతూ ఢీకొట్టాడు. దీంతో స్కార్పియో వాహనం పల్టీలు కొట్టడంతో ఈ ప్రమాదం సంభవించిందని ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ చెప్పారు. వెంకటేష్(32), ఆయన భార్య పుష్ప(28), వెంకటేష్ తల్లి లత(52), వెంకటేష్ అక్క కుమారుడు ఆదిత్య (5) అక్కడికక్కడే ప్రమాదంలో మరణించగా వెంకటేష్ అక్క కవిత, వెంకటేష్ ఇద్దరు పిల్లలు తరుణి, నందు గాయాలపాలయ్యారు. గాయపడిన వారు కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, మృతదేహాలకు గద్వాల ఎరియా అసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబ సభ్యులకు అప్పజెప్పామని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ తమ అదుపులో ఉన్నదన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

అయిజ, జూన్ 1 : జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని పాత బస్టాండులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. శనివారం గ్రామస్థుల సమాచారం మేరకు విచారించి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్‌భాస్కర్ తెలిపారు. వ్యక్తి వయసు 55 సంవత్సరాలు పైబడి ఉండవచ్చని అన్నారు. మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీలో ఉంచినట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మరొకరు..

జడ్చర్ల, జూన్ 1 : జడ్చర్ల మునిసిపాలిటీ పరిధిలోని బురెడ్డిపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి(45) మృతిచెందాడని జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతదేహంపై వాహనాలు వెళ్లడంతో నుజ్జునుజ్జు అయ్యిందని చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడ్తున్నట్లు సీఐ తెలిపారు.

వైభవంగా షాలీ పహిల్వాన్ ఉర్సు

- పెద్ద కిస్తీలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు
- అన్నప్రసాదం కోసం భక్తుల తోపులాట



అన్నప్రసాదానికి ప్రార్థనలు చేస్తున్న మత పెద్దలు

అలంపూర్, జూన్ 1 : అలంపూర్ పట్టణంలోని షాలీ పహిల్వాన్ 773వ దర్గా ఉర్సు వేడుకలను కమిటీ నిర్వాహకులు వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన ఉర్సు పెద్ద కిస్తీలో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకను తిలకించారు. వేడుకల్లో ప్రధాన ఘట్టమైన పెద్దకిస్తీకి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కాస్రో పాశ బియబాని, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడులు హాజరయ్యారు. అంతకుముందు ముస్లిం మత పెద్దలు, అలంపూర్ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో పలావుతో ఊరేగింపుగా వచ్చారు. దర్గా ఆవరణలో అన్న ప్రసాదానికి ముస్లిం మత పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాదంను యువకులు, పెద్దలు అందరికి అందజేశారు. అనారోగ్యంతో ఉన్నవారు, సంతానం లేనివారు ఈ అన్న ప్రసాదంను తీసుకుంటే శుభాలు జరుగుతాయని భక్తుల విశ్వాసం. అన్న ప్రసాదం కోసం ఒకరిపై ఒకరు పోటీ పడుతూ ప్రసాదంను దక్కించుకుంటారు. ఉర్సు వేడుకల్లో భాగంగా ముస్లింలే అత్యధికంగా పాల్గొనడం, శనివారం హనుమాన్ జయంతి కూడా ఉండటంతో హిందూ భక్తులు ఎక్కువగా కిస్తీలో కనబడలేదు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, జడ్పీటీసీ సభ్యురాలు శంషాద్‌బేగం, ఎంపీపీ బేగంగోకారి, యువకులు పాల్గొన్నారు.

ఫైర్‌మన్ ఆత్మహత్యాయత్నం

మహబూబ్‌నగర్, జూన్ 1 : మహబూబ్‌నగర్ అగ్నిమాపక శాఖలో పనిచేస్తున్న ఫైర్‌మన్ రాజేశ్ పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. శనివారం పాలమూరు యూనివర్సిటీ ఎన్నికల కౌంటింగ్ స్ట్రాంగ్‌రూమ్ దగ్గర ఫైర్ విధులు నిర్వర్తిస్తున్న ఫైర్‌మన్ రాజేశ్ తనతో తెచ్చుకున్న పురుగుల మందు తాగుతుండగా గమనించిన సిబ్బంది డబ్బా లాక్కుని వెంటనే జనరల్ ఆసుపత్రికి తరలించారు. రాజేశ్‌కు ఆదివారం జరగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ దగ్గర డ్యూటీ వేశారు. తనకు ఈత రాదని, అయినా ఉన్నతాధికారులు తనకు బోట్ రైడింగ్ డ్యూటీకి పంపుతున్నారని రాజేశ్ పేర్కొంటున్నాడు. అక్కడ ఉత్సవాల్లో భాగంగా బోట్ విన్యాసాలుంటాయని, ఎవరైనా పొరపాటున నీళ్లలో పడితే వారిని రక్షించే డ్యూటీలో భాగంగా తనకు డ్యూటీ వేశారని చెబుతున్నాడు. ఈత రాని తనకు డ్యూటీ వేయడంపై మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆయన చెబుతున్నాడు. దీనిపై అగ్నిమాపకశాఖ అధికారి కిశోర్‌ను వివరణ కోరగా అతను తమకు ఆ విషయం చెప్పలేదని, చెబితే అతని స్థానంలో మరొకరికి డ్యూటీ వేసేవాళ్లమని తెలిపారు. అయినా అతను రెండుసార్లు బోట్‌ట్రైనింగ్‌కు వెళ్లారని తెలిపారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగానే ఉంది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కేటీదొడ్డి, జూన్ 1 : అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో ఆర్ఎంపీగా పనిచేస్తున్న రాజు అప్పుల బాధ తాళలేక గురువారం ఉదయం పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్థులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో వారు కర్నూలులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య వినీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గువ్వలదిన్నె, చింతలకుంట, నందిన్నె గ్రామాలకు చెందిన వ్యక్తులు అప్పులు ఇచ్చి తిరిగి తీర్చాలని బలవంతం చేయడంతోనే తన భర్త ఆత్మహత్యకు పాల్పడినట్లు వినీత ఫిర్యాదులో పేర్కొందని ఎస్సై చెప్పారు.

ఈత చెట్లకు నిప్పంటించిన దుండగులు

దేవరకద్ర, జూన్ 1 : మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామ శివారు భూముల్లో ఈత చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చినట్లు గీత కార్మికులు తెలిపారు. గ్రామంలో అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తుంటారని, ఇసుకను తీయడానికి చెట్లు అడ్డుగా ఉన్నాయని భావించి ఇసుక మాఫియా ఈత చెట్లను కాల్చి ఉంటా రని గీత కార్మికులు వాపోయారు. శుక్రవారం రాత్రి 100 ఈత చెట్లకు నిప్పు పెట్టారని, తమ జీవనం కష్టంగా మారిందని గీత కార్మికులు తెలిపారు. అధికారులు నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు కోరారు.

భరించలేని ఉక్కపోత

- పాన్‌గల్ మండలంలో 44.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

మహబూబ్‌నగర్/నాగర్‌కర్నూల్ టౌన్/గద్వాల/వనపర్తి అర్బన్/నారాయణపేట, జూన్ 1 : జిల్లాలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఎండకన్నా భరించలేని ఉక్కపోత, ఉబ్బరంతో జనం అల్లాడిపోతున్నారు. శనివారం రోజంతా ఉక్కపోత, ఉబ్బరానికి తోడు వడగాలులతో జనం ఇబ్బందిపడాల్సి వచ్చింది. వనపర్తి జిల్లాలో అత్యధికంగా పాన్‌గల్ మండలంలో 44.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. గోపాల్‌పేట 42.0, పెద్దమందడి 41.5, చిన్నంబావి, శ్రీరంగాపూర్ 41.4, ఆత్మకూరు 41.2, వనపర్తి, అమరచింత 40.9, ఘణపూర్, మదనాపూర్ 40.8, కొత్తకోట 40.7, పెబ్బేరు 40.5, రేవల్లి 40.2, వీపనగండ్ల 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరులో 43.0, చారకొండలో 42.7, కొల్లాపూర్‌లో 42.5, కల్వకుర్తిలో 42.4, నాగర్‌కర్నూల్‌లో 42.1, కోడేరు, బల్మూరులో 41.7, వెల్దండలో 41.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లిలో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా ఇటిక్యాలలో 42.4, ఉండవెల్లిలో 41.6, ధరూర్‌లో 41.5, అలంపూర్‌లో 41.5, అయిజలో 40.7, కేటీదొడ్డిలో 40.6, గద్వాలలో 40.3, రాజోలిలో 40.2, మానవపాడులో 40.1 మల్దకల్‌లో 40, గట్టులో 39.9 డిగ్రీలు నమోదు అయ్యింది. మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలంలో అత్యధికంగా 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. బాలానగర్‌లో 41.4, నవాబ్‌పేటలో 41.1, సీసీకుంటలో 41, మహబూబ్‌నగర్‌లో 40 డిగ్రీలు నమోదైంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో గరిష్ఠంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, మక్తల్‌లో 39, కోస్గిలో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

కార్యకర్తలకు అండగా ఉంటా


బాధితురాలి కుమారుడికి ఎల్‌వోసీని అందిస్తున్న చిన్నారెడ్డి

గోపాల్‌పేట, జూన్ 1 : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన వేముల గీత అనారోగ్యంతో హైదరాబాద్‌లో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతోంది. స్థానిక నాయకులు చిన్నారెడ్డి దృష్టికి తీసుకుపోగా తక్షణమే హైదరాబాద్ లోని తన నివాసంలో రూ.2.50 లక్షల ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని, కార్యకర్తలకు కష్టం వస్తే పార్టీ అని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాచాల ఎల్లగౌడ్, షైలరం ప్రవీణ్, రాచాల ధర్మరెడి ఉన్నారు.

శేష జీవితాన్ని సంతోషంగా గడపండి : ఎస్పీ


ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న ఎస్పీ

వనపర్తి క్రైం, జూన్ 1 : జిల్లాలోని వివిధ మండలాల్లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు ఏఎస్‌ఐలు, ఒక హెడ్‌కానిస్టేబుల్‌ను ఎస్పీ రక్షిత కే మూర్తి సన్మానించారు. పాన్‌గల్ ఏఎస్‌ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, మదనాపూర్ ఏఎస్‌ఐ గోపాల్‌రెడ్డి, పెద్దమందడి హెడ్ కానిస్టేబుల్ చెన్నయ్యలను ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 35 సంవత్సరాలు విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణతో పనిచేస్తు ప్రజలకు సేవలు అందించినందుకు గర్వంగా ఉందన్నారు. ఇక నుంచి తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సారా విక్రయదారుల బైండోవర్

పాన్‌గల్, జూన్ 1: మండలంలోని తెల్లరాళ్లపల్లి తండా, శాఖాపూర్ తండా, కిష్టాపూర్ తండాలలో సారా, నల్లబెల్లం విక్రయిస్తున్న వారిని ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. అరెస్టైన 15 మందిని శనివారం డీటీ అశోక్‌కుమార్ ఎదుట లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ చేసినట్లు ఎస్ఐ సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సారా రహిత మండలంగా మార్చేందుకు ప్రజల సహకారంతో కృషి చేస్తామన్నారు. మండలంలో నాటుసారా, బెల్లం విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'బడి బాట'ను విజయవంతం చేయాలి

పాన్‌గల్, జూన్ 1: బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లకు మండల స్థాయి బడిబాట సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 19వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమంలో బడీడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, బడిబాట కార్యక్రమంలో అందరు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో కోటేశ్వర్, డీటీ అశోక్‌కుమార్, ఏపీఎం సక్కునాయక్, సీసీలు, స్వామి, నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్‌లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు నష్టం కలిగించే పరీక్షను రద్దు చేయాలి

పాన్‌గల్, జూన్ 1: తెలంగాణ ప్రభుత్వ ఆశ కార్యకర్తలకు పరీక్షలు నిర్వహించే విధానాన్ని ఉపసంహించుకోవాలని ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ పాన్‌గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ హరినాథ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ అలివేల మాట్లాడుతూ ఆశ వర్కర్లకు నేటికీ నిర్ణీత వేతనం లేదని, నిర్ణీత వేతనం కోసం ఉద్యమిచాలన్నారు. ఆశ వర్కర్లు ఒక వైపు పని భారంతో ఇబ్బంది పడుతుంటే రిటైర్మెంట్ అయ్యే వయసులో పరీక్ష పెడతామనడం సరైన విధానం కాదన్నారు. పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

వీపనగండ్ల, జూన్ 1: మండల పరిషత్ కార్యాలయంలో జూన్ 2న నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల్లో మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పది సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ నగేష్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, జూన్ 1: జూన్ 3 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల నేపథ్యంలో శనివారం వనపర్తి పట్టణంలోని పరీక్షా కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు పని భారం తగ్గించాలి

- ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ

వనపర్తి టౌన్, జూన్ 1:ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు పనిభారం తగ్గించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలు పెరగడం వల్ల, ఫొటో క్యాప్చర్ వంటి సమస్యలతో ఫీల్డ్ అసిస్టెంట్‌లు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నాయకుడు సోమ్లా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజు, మేకల ఆంజనేయులు ఉన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

గోపాల్‌పేట, జూన్ 1 : మండల కేంద్రంలో కోదండ రామస్వామి అలయంలో శనివారం ఆలయం అధికారులు, గ్రామస్థులు హుండీ ఆదాయని లెక్కించారు. ఆలయ ఈవో రామేశ్వర రావు మాట్లాడుతూ ఈ ఏడాది ఆలయ హుండీ ఆదాయం రూ.25,800 వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నగేష్, ఆలయ పూజారి రంగాచార్యులు ఉన్నారు.

డ్యాన్స్ పోటీల్లో కొత్తకోట విద్యార్థుల ప్రతిభ

కొత్తకోట, జూన్ 1 : పట్టణానికి చెందిన క్రియేటీవ్ స్టార్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచారని ఆ అకాడమీ మాస్టర్ బన్నీ శనివారం తెలిపారు. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని బిర్లా మందిర్ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఎనర్జిటిక్ అవార్డు, డ్యాన్స్ ఆఫ్ ఇయర్ అవార్డుతో పాటు జూనియర్, సబ్ జూనియర్ కేటగిరిల్లో ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. డ్యాన్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం కొత్తకోట పట్టణంలోని అకాడమీలో అభినందించారు.

వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన కేంద్ర ప్రభుత్వం

అమరచింత, జూన్ 1: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజన్న అన్నారు. రైతు సమస్యలపై శనివారం అమరచింత తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరిత్యాలతో నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.25వేలు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటయ్య సత్యనారాయణ, చింతలయ్య, ఆంజనేయులు, కురుమన్న పాల్గొన్నారు.

విత్తన వివరాలను వెల్లడించాలి

వనపర్తి టౌన్, జూన్ 1: ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాల వివరాలను రైతులకు వెల్లడించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జే చంద్రయ్య అధికారులను కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో రైతులు, వరి, వేరుశనగ, మొక్కజొన్న, ఆముదం, పత్తి, కంది తదితర పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. రోహిణి కార్తె రావడంతో బోర్ల కింద వరి నార్లు పోసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారని అన్నారు. జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

సంతకు తగ్గిన ఆదాయం

- టెండర్లు పిలువని అధికారులు - స్థలం కోర్టు కేసు పరిధిలో ఉన్నదని దాటవేత

పెబ్బేరు, జూన్ 1: పెబ్బేరు పట్టణంలో ప్రతీ శనివారం జరిగే సంత వల్ల వచ్చే ఆదాయం భారీగా తగ్గిపోయింది. రాష్ట్రంలోనే పేరుగాంచిన సంతల్లో పెబ్బేరు సంత ఒకటి అయితే సంత వల్ల పన్నుల రూపంలో అధిక ఆదాయం వచ్చేది. పెబ్బేరు పట్టణం గ్రామ పంచాయతీ నుంచి మునిసిపాలిటీగా మారడంతో సంత ఆదాయం తగ్గుకుంటూ వస్తోంది. సంతలో పశువులు, గొర్రెలు, మేకలు, ఇతర వ్యాపారాల వల్ల పన్ను రూపంలో ఏడాదికి దాదాపు రూ.4 నుంచి 5 కోట్ల ఆదాయం వచ్చేది. ప్రస్తుతం సంత ఆదాయం సగానికి పడిపోయింది. సంతకు వచ్చే వ్యాపారులు, ప్రజలు తగ్గిపోతున్నారు. ప్రభుత్వం టెండర్ ద్వారా గుత్తేదారులకు అప్పగించేది. సంత జరిగే స్థలం కోర్టు పరిధిలో ఉండటంతో దీనిని సాకుగా చూపించి అధికారులు టెండర్లు పిలవకుండా కాలయాపన చేస్తున్నారు. 2023-24 సంవత్సరానికి గాను టెండర్ పిలవకుండా మునిసిపల్ సిబ్బంది కూలీ మనుషులతో పన్ను వసూల్ చేయించారు. ప్రతీ వారానికి రూ.6.30 లక్షల వరకు వసూలు చేశారు. ఈ ఏడాది 2024-25 సంవత్సరానికి గాను మార్చి నెలలో టెండర్ ప్రక్రియ చేయాల్సి ఉండగా చేయలేదు. ప్రస్తుతం పాత పద్ధతి ప్రకారమే వారానికి రూ.6.30లక్షల రూపాయలు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నారు. టెండర్ వేస్తే సంత ద్వారా మునిసిపాలిటీకి ఆదాయం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. అధికారులు త్వరగా టెండర్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


పెబ్బేరు సంత (ఫైల్)

సంతలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రతీ శనివారం పెబ్బేరులో జరిగే సంత జాతర మాదిరిగా ఉంటుంది. సంతకు వచ్చే వ్యాపారులకు, రైతులకు, ప్రజలకు సరైన మౌలిక వసతులు కల్పిస్తే బాగుంటుంది. ఆదాయం కూడా పెరుగుతుంది. అధికారులు సంతలో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలి.

- చంటి, పెబ్బేరు

ఎన్నికల కోడ్ తరువాత నిర్ణయం తీసుకుంటాం

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున టెండర్ ప్రక్రియ జరగలేదు. కోడ్ ముగియగానే కలక్టర్ ఆదేశాల మేరకు టెండర్ ప్రక్రియ నిర్వహించడానికి ప్రయత్నిస్తాం.

- ఆదిశేషు, మునిసిపల్ కమిషనర్

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి


ఖిల్లాఘణపురం కుమ్మరిగేరి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ పల్లకీ సేవ

ఆత్మకూరు, జూన్ 1: మండలంలోని ఆయా గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామాలలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని నేతాజీనగర్ లోని ఆంజనేయస్వామి ఆలయంలో మునిసిపల్ చైర్‌పర్సన్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆత్మకూరు పట్టణ వీధుల గుండా ఆంజనేయస్వామి శోభయాత్రను నిర్వహించారు.

అమరచింతలో..

అమరచింత : మండలంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు నందిమల్ల, నాగల్‌కడుమూర్, సింగంపేట తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అమరచింత వేంకటేశ్వర స్వామి ఆలయంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో టీటీడీ వారు ఆలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

పెద్దమందడిలో..

పెద్దమందడి : మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకొన్నారు. మండల కేంద్రంతో పాటు చీకరుచెట్టు తండా, పామిరెడ్డిపల్లి గ్రామాలలో ఆంజనేస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమందడి లోని చౌదరిపల్లె ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి అభిషేకం, సీతా రాముల కల్యాణం నిర్వహించారు. సాయంత్రం ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు.

కొత్తకోటలో..

కొత్తకోట : మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఆంజనేయస్వామి ఆలయాల్లో అకు పూజలు


ఆత్మకూరులో ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న మునిసిపల్ చైర్‌పర్సన్

చేశారు. పట్టణంలోని కోట్ల ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు వ్రతాలు నిర్వహించారు. పూజల్లో నాయకులు ప్రశాంత్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అప్పరాల గ్రామ మాజీ సర్పంచ్ మాసన్న, రాములు యాదవ్, కురుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్‌లో...

పెబ్బేరు రూరల్ : హనుమాన్ జయంతి సందర్భంగా సూగూరులోని కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కృష్ణా జలాలతో అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీటీడీ శ్రీవారి సేవకులు సీతార వెంకటేశ్వర్లు, మాధవుడు, పూజారి రామకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లాఘణపురం : మండల కేంద్రంలోని కుమ్మరిగేరి ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వీర హనుమాన్‌కిజై అనే నినాదాలతో ఆలయం చుట్టు ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకీలో ఊరేగించారు. అఖండ భజనలు చేస్తు భక్తి తన్మయత్వంలో మునిగిపోయారు.

ఎన్నికల కోడ్ తరువాత అభివృద్ధిపై దృష్టి

అమరచింత, జూన్ 1: వరుస ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధిలో కొంత నిలిచిన మాట వాస్తవమేనని, ఎన్నికల్ కోడ్ ముగిసిన తర్వాత పూర్తిస్థాయిలో అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం రాత్రి అమరచింతలో రాష్ట్ర కాంగ్రెస్ కల్లుగీత డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజు తండ్రి కేశం నరసింహగౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. మక్తల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో పర్యటించి అక్కడి సమస్యలను గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేయరాదని ఆయన కోరారు. ఆగస్టు 15 నాటికి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కార్యదర్శి అయూబ్ ఖాన్, నాయకులు శీలన్ గౌడ్, మహేందర్ రెడ్డి, రహమతుల్లా, పరమేష్, తిరుమలేష్, అరుణ్‌కుమార్, విష్ణు, రాజశేఖర్ రెడ్డి, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోట మైసమ్మ బోనాలు

ఖిల్లాఘణపురం, జూన్ 1: మండలంలోని మామిడిమాడ గ్రామంలో శనివారం గ్రామస్థులు కోట మైసమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు డప్పు కళాకారుల వాయిద్యాలు యువకులు నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. గ్రామ మహిళలు బోనాలతో ఊరేగింపుగా గ్రామ శివారులో కోట మైసమ్మ ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఇంటి ఆడపడుచులు బంధువులు రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బోనాల సందర్భంగా ఎస్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. బోనాల ఊరేగింపులో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవలత ఉత్సవాలను నిర్వహించడంతో గ్రామస్తులలో ఐక్యత భావం పెంపొందుతుందని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్వహించిన షేక్ షావలి దర్గా గంధోత్సవాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. బోనాల ఉత్సవాలలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, సాయిచరణ్ రెడ్డి, మోహన్ జీ, లింగం, రవి నాయక్, ప్రకాష్ బాబు, లక్ష్మారెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.


మామిడిమాడలో బోనాలతో బయలుదేరిన మహిళలు

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు

ఖిల్లాఘణపురం, జూన్ 1: మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారులు శనివారం టాస్క్‌ఫోర్స్ టీంల సహాయంతో తనిఖీలు చేశారు. మండల కేంద్రంలోని దుకాణాలలో తనిఖీలు చేసి విత్తనాల విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి మల్లయ్య దుకాణ యజమానులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు విత్తన టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులతో కలిసి మండలంలో నాసిరకం విత్తనాల విక్రయాలకు అడ్డుకట్ట వేస్తామని అన్నారు. డీలర్లు విత్తనాలు విక్రయించే సమయంలో రైతుల వివరాలు, విత్తన ప్యాకెట్ పై ఉన్న బ్యాచ్ నెంబర్ లాంటి పూర్తి వివరాలతో రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో నాసిరకం విత్తనాలు లభించలేదని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీహరి, హెడ్ కానిస్టేబుల్ మునిస్వామి, ఉన్నారు.


ఖిల్లాఘణపురం విత్తన దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఏవో మల్లయ్య, ఎస్ఐ శ్రీహరి

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

గోపాల్‌పేట : రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి అనిల్ కూమార్ హెచ్చరించారు. మండలంలోని ఏదుల, గోపాల్‌పేటలోని విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణాలలో ఉన్న విత్తన బాగ్యులు, వాటిపై ఉన్న తేదీలను పరిశీలించారు. విత్తనాలు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని, లేబుల్, ప్యాకింగ్ లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

'సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి'

వీపనగండ్ల, జూన్ 1: ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వీ కృష్ణయ్య శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్, మే నెలలో కూలీలు మండుటెండలో పనులు చేశారన్నారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని అన్నారు. పని దినాలు పెంచాలని కూలీ వేతనం పెంచాలని డిమాండ్ చేశారు.

వేతనాలు సకాలంలో చెల్లించాలి

- మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్

వనపర్తి వైద్యవిభాగం, జూన్ 1: ఏజెన్సీపై విచారణ చేస్తున్నామనే పేరుతో ఆస్పత్రి కార్మికుల వేతనాలు నిలిపివేయడం సరికాదని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పని చేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఈనెల 12 నుంచి విద్యాసంస్థలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు చంద్రయ్య, వరుణ్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆట పాటలతో విద్యాబుద్ధులు నేర్పించాలి

- సీడీపీవో లక్ష్మమ్మ

వీపనగండ్ల, జూన్ 1: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాటలతో విద్యాబుద్ధులు నేర్పించాలని సీడీపీవో లక్ష్మమ్మ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పసుపు,కుంకుమ కార్యక్రమం

శ్రీరంగాపురం, జూన్ 1: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-3లో గర్భిణులకు శనివారం పసుపు కుంకుమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆహార పదార్థాలను ప్రతీ రోజు కేంద్రాలకు వచ్చి తప్పనిసరిగా తీసుకోవాలని గర్భిణులు, బాలింతలకు సూచించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ భాగ్యలక్ష్మి, బాలింతలు, గర్భిణులు ఉన్నారు.

ముగిసిన వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం

శ్రీరంగాపురం, జూన్ 1: శ్రీరంగాపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేసవిలో నిర్వహించిన కబడ్డీ శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి జిల్లా డీవైఎస్‌వో సుదీర్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవికాలం శిక్షణ శిబిరంలో నేర్చుకున్న నైపుణ్యాన్ని భవిష్యత్తులో మంచిగా ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేంద్రగౌడ్, ఉపాధ్యాయుడు నిరంజన్‌గౌడ్, కబడ్డీ శిక్షకులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఓటమి గెలుపునకు నాంది కావాలి

- కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్‌రెడ్డి

పెద్దమందడి, జూన్ 1: క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపునకు నాందిగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మద్దిగట్ల గ్రామంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, తూడి శ్రీనివాస్‌రెడ్డి తల్లిదండ్రులైన వెంకటమ్మ, సాయిరెడ్డిల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు శనివారంతో ముగిశాయి. టోర్నమెంట్‌లో విన్నర్‌గా పెద్దమందడి జట్టు నిలిచింది. విన్నర్ జట్టు సభ్యులకు నగదుతో పాటు ట్రోఫీని అందజే శారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘుప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు దామోదర్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా బడిబాట సమీక్ష

అమరచింత, జూన్ 1: బడిబాట కార్యక్రమంపై శనివారం అమరచింత ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ కార్యక్రమం ఎంపీడీవో శ్రీనివాసులు అధ్యక్షతన కొనసాగగా వేదికపై విద్యాశాఖకు సంబంధించిన అధికారులు ఎవరు కానరాలేదు. సమావేశానికి హాజరైన ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లతో మొక్కుబడిగా సమీక్ష నిర్వహించి అధికారులు చేతులు దులుపుకున్నారు. అధికారులు ప్రభుత్వం ఎంతో లక్ష్యంతో చేపట్టనున్న బడిబాట కార్యక్రమాన్ని బాధ్యతతో నిర్వహించి బడి బయట పిల్లలను బడిలో చేర్పాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

'ప్లాట్ల హద్దులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి'

పాన్‌గల్, జూన్ 1: మండలంలోని చిక్కేపల్లి గ్రామంలో సర్వే నెంబరు 231లో రెండు ఎకరాల 30 గుంటలో ఏర్పాటు చేసిన ప్లాట్లలో హద్దులను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం మాజీ సర్పంచు ముంత బాలస్వామి గ్రామస్థులతో కలిసి తహసీల్దార్ సుభాష్‌నాయుడు, ఎస్ఐ వేణుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు వెంకట్‌రాములు, ఖాదర్, రాము, టైగర్ రాముడు తదితరులు ఉన్నారు.